ChimataMusic.com
Patha Patala Parnasala

# ఓ చంద్రమా.. ఒకనాటి ప్రియతమా

చిత్రం: విచిత్ర జీవితం (1978)

పాడినవారు: సుశీల

సంగీతం: చక్రవర్తి

గీత రచయిత:

---

పల్లవి:

ఓ చంద్రమా.. ఒకనాటి ప్రియతమా

ఓ చంద్రమా.. ఒకనాటి ప్రియతమా

ఓ చంద్రమా.. ఒకనాటి ప్రియతమా

ఈ పేద కలువ.. నీకు గురుతేనా.. తెలుపుమా

ChimataMusic.com

ఓ చంద్రమా.. ఒకనాటి ప్రియతమా

Patha Patala Parnasala

చరణం 1:

నీవు నాకు చేసిన బాస.. నీటి మీద రాసిన రాత

నీవు నాకు చేసిన బాస.. నీటి మీద రాసిన రాత

తాళి కట్టిన కలువకన్న తళుకు లొలికే తారమిన్న

రోజా మారే రూపం నీది.. మోజు పడిన పాపం నాది

ఓ చంద్రమా.. ఒకనాటి ప్రియతమా

చరణం 2:

కళలు మార్చి కలలే చెరిపి.. మనువు మార్చి మంటలు రేపి

కళలు మార్చి కలలే చెరిపి.. మనువు మార్చి మంటలు రేపి

పట్టుబడిన సొగసు నీది.. చిచ్చు రేగిన మనసు నాది

కట్టగలవు మెడకో తాడు.. కన్నె వలపుకే ఉరితాడు

ఓ చంద్రమా.. ఒకనాటి ప్రియతమా
ఈ పేద కలువ.. నీకు గురుతేనా.. తెలుపుమా

ఓ చంద్రమా..

ChimataMusic.com
Patha Patala Parnasala